ప్రేమోన్మోదిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - సోంపేట : విశాఖ పట్నం గాజువాకలో ఇటీవల ప్రేమోన్మోది ఒక బాలికపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండి స్తూ నిందితుడిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సోంపేటకు చెందిన శ్రీశయన చైతన్య దీపిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. మెళియాపుట్టి మండలం కరజాడ గ్రామానికి చెందిన డొంకాన పాపారావు ఉపాధి రీత్యా విశాఖ గాజువాకలో ఉంటూ జీవనం సాగిస్తున్నారని అతని కుమార్తె మేఘనపై జమ్ముకాశ్మీర్‌కు చెందిన ఓ వ్యక్తి ఇటీవల దాడి చేసి అత్యాహత్యానికి పాల్పడ్డాడని పేర్కొన్నారు. ఎంతో విలువైన జీవితాన్ని ప్రేమ పేరుతో కాలరాసే ప్రయత్నం చేసిన ఆ ఉన్మాదిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సంస్థ ప్రతినిధులు దేవాడ మోహనరావు, దుద్ది వీర్రాజు, బీన ఆనంద్, పొడుగు కామేష్ తదితరులు ఒక ప్రకటనలో కోరారు.

22వ ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

ఆహ్వాన సంఘ అధ్యక్షులు చాపర సుందరలాల్ పిలుపు

విశాలాంధ్ర - పలాస : శ్రీకాకుళం జిల్లా కేంద్రంగా 2025 ఫిబ్రవరి 6, 7, 8, 9 తేదీల్లో జరిగే 22వ ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు చాపర సుందర్ లాల్ పిలుపునిచ్చారు. శనివారం పలాస సీపీఐ పార్టీ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర అత్యంత కీలకమైనదని, యువతరంలో ప్రగతిశీల, అభ్యుదయ భావజాలం, లౌకిక, ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను, మానవత్వాన్ని పెంపొందించడానికి అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. దేశ స్వాతంత్రానంతరం నల్ల దొరల దోపిడీని అడ్డుకునేందుకు 1959 మే 3వ తేదీన అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)గా ఆవిర్భవించిందని అన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం యువజన హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ కృషి చేస్తుందని పిలుపునిచ్చారు. అందరికీ విద్య, వైద్యం అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, పీడిత జన విముక్తి కోసం రక్తాన్ని ధారపోసి ఎన్నో సమరాలు సాగించిందని, రైతాంగ సాయుధ పోరాటానికి, అకుంఠిత త్యాగాలకు నెలవయినా శ్రీకాకుళం పట్టణంలో జరుగుతున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జిల్లా ప్రజలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోరు వాసుదేవరావు, కొన్న శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ మాజీ నాయకులు చాపర వేణుగోపాల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి, పలాస నాయకులు వెంకటరావు, సుందర రావు, మున్నా పాల్గొన్నారు.

ప్రారంభమైన శ్రీ సత్యసాయి బాబావారి 99వ జన్మదిన వేడుకలు

8 రోజుల పాటు నిర్వహించనున్న పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలో మారుతీనగర్-1వ వీధిలో శ్రీ సత్యసాయి మందిరంలో శనివారం భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి 99వ జన్మదిన వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 16వ తేదీ నుండి 23వ తేదీ వరకూ నిర్వహించే ఈ జన్మదిన వేడుకల్లో ప్రతీ రోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సాయి మందిరం కన్వీనర్, ఎమ్.ఎల్.నాయుడు మాట్లాడుతూ శనివారం ఉదయం ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, మధ్యాహ్నం 100భజన పాటల నామ సంకీర్తన అనంతరం హారతి, 17వ తేదీన సాయి సాహిత్యంపై క్విజ్ మహిళలకు నిర్వహిస్తామని, సాయంత్రం, నామ సంకీర్తన, 7గంటలకు శ్రీ సప్తగిరి భక్తి సంగీత విభావరి, పి.నాగేశ్వరరావు, డి.వేంకటలక్ష్మి బృందంతో నిర్వహించబడుతుందని తెలిపారు. అలాగే 18వ తేదీ ఆధ్యాత్మిక దినోత్సవం సంధర్భంగా ఉదయం 10గంటలకు సాయి గాయిత్రి తండూలార్చన, సాయింత్రం 7గంటలకు వయోలిన్ ఆర్టిస్ట్, మావుడూరు సత్యన్నారాయణ, గౌన్నాబత్తుల బ్రదర్స్ వాద్య సహకారంతో శ్రీ సాయి భక్తి సంగీత విభావరి ఏర్పాటు చేశామన్నారు. 19వ తేదీ మహిళా దినోత్సవం సంధర్భంగా సాయంత్రం 7గంటలకు మందిరం మహిళలచే ఆధ్యాత్మిక ప్రసంగములు, మహిళలకు సన్మానం, 20వ తేదీ యువజన దినోత్సవం సంధర్భంగా ఉదయం 10గంటలకు దత్తత గ్రామాలైన కుసుమ పోలవలస, తత్రవానిపేట గ్రామాల్లో గ్రామ సేవ, సాయంత్రం 7గంటలకు పాలకొండ సత్యసాయి సేవా సభ్యులు, యన్.వి.రమణ ఆధ్యాత్మిక ప్రసంగం, 21వ తేదీ బాల వికాస్ దినోత్సవం సంధర్భంగా బాలవికాస్ విధ్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు బాలవికాస్ గురువు జ్యోత్స్నప్రియ ఆధ్వర్యంలో నిర్వహించబడునని తెలిపారు. 22వ తేదీ సేవాదళ్ దినోత్సవం సంధర్భంగా ఉదయం 10గంటలకు వృద్ధాశ్రమం, ప్రభుత్వ ఆసుపత్రిలో సేవ, సాయంత్రం పొన్నాడ గణపతిరావుచే ఆధ్యాత్మిక ప్రసంగం, 23వ తేదీ శ్రీ సత్యసాయి బాబావారి జన్మదినం సంధర్భంగా ఉదయం 9గంటలకు శ్రీ సత్యసాయి దివ్య వ్రతములు, మధ్యాహ్నం 12గంటలకు మహా నారాయణ సేవ, సాయంత్రం, 4 గంటలకు మహా నగర సంకీర్తన, ఊయల సేవ, కేక్ సమర్పణ, 108 ప్రసాదములు నివేదన, హారతితో జన్మదిన కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు.

గ్రంధాలయ ఉద్యమకారులకు ఘన నివాళులు

విశాలాంధ్ర - పలాస : గ్రంథాలయాల స్థాపనకు గ్రంథాలయాల ఉద్యమకారులు ఎంతో కృషి చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి బాటలో యువత పయనించాలని పలాస మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, సత్యంలు అన్నారు. 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడవరోజు శనివారం పలాస శాఖ గ్రంథాలయంలో ఉద్యమకారులు అయ్యంకి వెంకటరమణ, హరి సర్వోత్తమరావు, ఎస్. ఆర్. రంగనాథన్, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వై రాంబాబు, సిఆర్పి అప్పలరాజు పాఠకులు పాల్గొన్నారు. మందసలో : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మూడవరోజు శనివారం స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా వారి చిత్రపటాలకు ఉపాధ్యాయులు ఎం ధర్మారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి జే విజయలక్ష్మి, బి హరి బందు,వాసుదేవ్ లతోపాటు పాఠకులు పాల్గొన్నారు.

నేడు బాలి యాత్ర....విజయవంతం చేయండి

నిర్వాహక సభ్యులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు

విశాలాంధ్ర - పలాస : వంశధార నది తీరం శ్రీముఖలింగం వద్ద ఈ నెల 17న నిర్వహించే బాలియాత్రను విజయవంతం చేయాలని నిర్వాహక సభ్యులు డా. జీవితేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాలి యాత్ర మన ప్రాచీన సంప్రదాయమని, నాటి కలింగ రాజ్య పాలనలో నది తీరాల్లో దీపోత్సవ కార్యక్రమం ద్వారా పితృదేవతలకు నివాళులర్పించే కార్యక్రమం అని తెలిపారు. నౌకా యానం ద్వారా వ్యాపారం చేసే వారు బాలి (ఇండోనేషియా కు చెందినది) అనే ద్వీపానికి నౌకల ద్వారా ఆనాటి కళింగ రాజ్య పాలనలో వ్యాపారం చేసేవారని,కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆ యాత్రకు బయలుదేరి మరలా శివరాత్రికి తిరిగి వచ్చేవారన్నారు. వెళ్లిన వాళ్లు క్షేమంగా వెళ్లి లాభంగా రావాలని ఆ కుటుంబ సభ్యులు ఈ బాలి యాత్ర ద్వారా శ్రీముఖలింగంలోని వంశధార తీరంలో పితృదేవతలకు దీపోత్సవం ద్వారా వేడుకునేవారని గుర్తు చేశారు. ఆ తర్వాత కళింగసీమ అనే ఒకే ప్రాంతాన్ని రెండు ప్రాంతాలుగా అనగా అటు ఒరిస్సా ఇటు ఉత్తరాంధ్రగా విభజించారని, ఒక ప్రాంతంగా ఉన్న ఒరిస్సాలో ఈనాటికి ఆచారం సాంప్రదాయం కొనసాగుతుందని ఆ రాష్ట్ర ప్రభుత్వం బాలి యాత్రను అధికారికంగా నిర్వహిస్తున్నారని ఈ యాత్రకు పది దేశాలకు చెందిన రాయబారులు, నలుగురు కేంద్ర మంత్రులు హాజరవుతున్నారని తెలిపారు.మరో ప్రాంతమైన ఉత్తరాంధ్రలోనే శ్రీముఖలింగంలో ఈ సాంప్రదాయం ఆగిపోయిందని, ఆగిపోయిన ప్రాచీన సంప్రదాయాన్ని పునః ప్రారంభించడమే ఈ బాలి యాత్ర ఆశయం, లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి మన ప్రాచీన సాంప్రదాయం, సంస్కృతి నేటి తరం వారికి మరియు భవిష్యత్తు తరాల వారికి ఈ సాంప్రదాయాన్ని కొనసాగేలా చేద్దామని పేర్కొన్నారు.

పలాసపురంలో అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - సోంపేట : ఈ మం డలం పలాసపురం గ్రామంలో జెడ్పీటీసీ తడక యశోదతో కలిసి సర్పంచ్ తడక జోగారావు శనివారం పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. హనుమాన్ గుడి వద్ద సామాజిక భవనానికి స్లాబ్ పనులు ప్రారంభించగా అలాగే సాయిబాబా మండపం వద్ద కొత్త ఐరెన్ గ్రిల్స్‌ను ఏర్పాటు చేయించారు. ఈ పనులకు జిల్లా పరిషత్‌తో పాటు గ్రామ పంచాయతీ నిధులు ఉపయోగించారు.

రైల్వే కాలి నడక బ్రిడ్జి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - కవిటి : జాడుపూడి రైల్వే స్టేషన్లో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న రైల్వే కాలినడక బ్రిడ్జి పనులను శనివారం జెడ్ఆర్యుసిసి సభ్యులు శ్రీనివాస్ రౌళో ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ బ్రిడ్జి నిర్మాణానికి ఐ ఓ డబ్ల్యు,ఎస్ ఎన్ పండ పర్యవేక్షణలో రూ. 85 లక్షలు మంజూరు కావడంతో కాంట్రాక్టర్ బి.పరసయ్యకు పనులు అప్పగించినట్లు తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన కేంద్రమంత్రి కె.రామ్మోహన్ నాయుడు,ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బసవకొత్తూరు, బసవపుట్టుగ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి పి.సంతోష్ కుమార్ పట్నాయక్, టీడీపీ మండల అధ్యక్షులు మణిచంద్ర ప్రకాష్, మాజీ కోఆప్షన్ సభ్యులు బాసు దేవు రౌళో, మాజీ సర్పంచ్ బి.వాసుదేవు, టి.మోహనరావు, టి.రాఘవులు, యువకులు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

రూ.20 వేలు మందుల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - పలాస : సహాయం చేయాలని స్పందించే గుణముంటే ఏ ప్రాంతానికి చెందిన వారైనా తాను ముందు ఉంటానని నిరూ పిస్తున్నారు.. కాశీ బుగ్గకు చెందిన మానవతా వాది మాన్యాల శ్రీనివాస్.. ఆయన చేస్తున్న వృత్తి వైద్య రంగ మైన ప్రవృత్తి మాత్రం అన్నార్తులకు సహాయం చేయడమే. ఎక్కడో దూర ప్రాంతమైన తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా రఘునాథపల్లి గ్రామానికి చెందిన గంధం రాజు కుటుంబానికి సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఆయన కుమారుడికి అవసరమైన 20 వేల రూపాయలు ఖరీదు గల మందులను శనివారం కొరియర్ ద్వారా పంపించారు. వివరాల్లోకి వెళితే రాజు రోజు కూలిగా పెయింటింగ్ వేసేందుకు వెళ్తుంటాడు. ఆయన కుమా రుడు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. చికిత్సకు అవసరమైన ఆర్థిక స్థోమత రాజుకు లేకపోవడంతో ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్న ఎవరూ ముందుకు రాలేదు. సోషల్ మీడియాలో మాన్యాల శ్రీనివాస్ పేదలకు చేస్తున్న సేవలను చూసి ఆయన ఫోన్ నెంబర్ కు రాజు దంపతులు తన కుమారుడిని సహాయం చేయాలని కన్నీటి పర్యంతంగా వేడుకున్నారు. తన కుమారుడికి చికిత్సకు అవసరమైన మందులను పంపించాలని కోరగా వెంటనే మాన్యాల స్పందించి 20వేల రూపాయలు ఖరీదు గల మందులను వారి చిరునామాకు పంపించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. భవిష్యత్తులో ఇంకేమైనా అవసరం ఉంటే సహాయానికి ముందు ఉంటానని ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు శ్రీనివాస్.

మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - జలుమూరు : మత్తు పదార్థాలు సేవించడం వలన వచ్చే అనర్థాలు పై సారవకోట గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 9, 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎస్ ఆర్ రంగనాథం వెంకటరమణయ్య చిత్రపటాలకు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మరియు హిందీ ఉపాధ్యాయుల అప్పారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ఉద్యమ పితామహుడు దేశ రాష్ట్రస్థాయి గ్రంథాల స్థాపనకు కృషి చేశారని వీరన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఫిజిక్స్ ఉపాధ్యాయులు వై.భాస్కరరావు విశ్రాంతి ఉపాధ్యాయులు జెకె పట్నాయక్ గ్రంథాలయ అధికారిని డి సాయమ్మ, సహాయ అధికారి ఆర్ దుర్గాజి పలువురు పాఠకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెకు కార్మిక, ప్రజా సంఘాలు మద్దతు

సమస్య పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తాం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ ఆధ్వర్యంలో శానిటరీ మేస్త్రీలను విధుల్లోకి తీసుకోవాలని లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామని మున్సిపల్ కార్మికులు ఏ.ఐ.టి.యు.సి.ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మెకు కార్మిక,ప్రజా సంఘాలు మద్దతు తెలియజేశాయి. మున్సిపల్ సానిటరీ మేస్త్రీలు, పారిశుధ్య కార్మికులు 4వ రోజు మున్సిపల్ కార్యాలయం ముందు చేస్తున్న సమ్మెలో సీపీఐ నాయకులు బలగ శ్రీరామ్మూర్తి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ సూర్యనారాయణ, రైతు సంఘం నాయకులు గుడ్ల రామకృష్ణ, వంచిరెడ్డి అప్పారావులు పాల్గొని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ ఒత్తుడులకు తలొగ్గి మున్సిపల్ కార్మికులకు వేధిస్తే కార్మిక ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. తొలగించిన ఛాపురం, పాత్రునివలస శానిటరీ మేస్త్రీలు పెదాలపు. మోహన్ కృష్ణ, అల్లు. ఉపేంద్ర, పెసల. రాములను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న మున్సిపల్ కార్మికులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. వెంటనే కార్మిక సమస్యలు పరిష్కరించాలని లేకుంటే భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. ఏఐటియుసి జిల్లా నాయకులు టి.తిరుపతిరావు, ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పల రాజు, కే.వేణుగోపాలరావు సమ్మెకు సారథ్య వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీ ల సంఘం నుండి అధ్యక్షుడు ముద్దాడ. రామారావు, అల్లు. రవి, మున్సిపల్ యూనియన్ నాయకులు జె.గురుమూర్తి, ఎన్.పార్థ సారథి, ఆర్.గణేష్, డి. రమణ, రసూల్, సోగ్గాడు, అర్జీ.గణేష్, సురేష్, తిరుమల రావు, సూర్య కల, సీతమ్మ, అర్జీ.లక్ష్మి, సరస్వతి సోషల్ మీడియా ప్రతినిధి అరుగుల.రమణ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు నివారణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/ క్రైం : రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నిబంధనను విధిగా పాటిస్తే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని శ్రీకాకుళం డిఎస్పి వివేకానంద అన్నారు. ప్రపంచ రోడ్డు ప్రమాద బాధితుల జ్ఞాపక దినం సందర్భంగా స్థానిక రెడ్ క్రాస్ భవనంలో శనివారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడిపే వారు జాగ్రత్త వహించకపోతే అదే రోడ్డుపై ఎంతో జాగ్రత్తగా ప్రయాణించే వారికి సైతం ప్రమాదం జరుగుతుందని, ఎదుటవారి ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు వాహనాలు నడపాలన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్‌రావు మాట్లాడుతూ ప్రమాదాలు జరిగేటప్పుడు ప్రాణాలు కాపాడేందుకు అందుబాటులో ఉండే వ్యక్తులు ముందుకు రావాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అవసరమన్నారు. రెడ్ క్రాస్ కార్యదర్శి బలివాడ మల్లేశ్వరరావు మాట్లాడుతూ కొన్ని దేశాల్లో ట్రాఫిక్ కోసం పోలీస్ వ్యవస్థ లేకుండానే నడుస్తుందని, మన దేశంలో ట్రాఫిక్ కోసం ఎన్నో వ్యవస్థలున్నా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ట్రాఫిక్ సిఐ వానపల్లి నాగరాజు మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం తప్పు అని, చిన్నపిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకొని ఆ తర్వాతే ప్రయాణం సాగించడం మంచిదన్నారు. టూటౌన్ సిఐ ఈశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో ప్రమాదాలను యువత ప్రాణాలు కోల్పోతున్నారని, వాహనాలు నడిపేటప్పుడు ఎంతో జాగ్రత్త వహించాలన్నారు. రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాండ్ చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రోగ్రాం మేనేజర్ జి.రమణ, మేనేజింగ్ కమిటీ సభ్యులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు డాక్టర్ నిక్కు అప్పన్న, కళ్యాణ చక్రవర్తి, చిన్మయరావు, నరసింగరావు, గుణాకరరావు, కొంక్యాన వేణుగోపాల్, పెంకి చైతన్యకుమార్, నంది ఉమాశంకర్, సుజాత తదితరులు పాల్గొన్నారు. సర్టిఫికెట్లు పంపిణీ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా గత మూడు రోజులుగా ప్రథమ చికిత్సపై శిక్షణ పొందుతున్న 30 మంది యువతకు పోలీస్ అధికారులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

వ్యాధుల నివారణతో దిగుబడి పెరుగుతుంది : శాస్త్రవేత్త డాక్టర్ అనూష

విశాలాంధ్ర - కవిటి : కొబ్బరికి సోకే వివిధ రకాలైన వ్యాధులు నివారించడం వలన దిగుబడులు పెరుగుతాయని కృషి విజ్ఞాన కేంద్రం- రాగోలు కీటక శాస్త్రవేత్త డాక్టర్ అనూష అన్నారు. ఈ మేరకు శనివారం కవిటి మండలంలో బల్లిపుట్టుగ గ్రామంలో కొబ్బరి రైతులకు వ్యాధుల నివారణకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా కొబ్బరిలో వచ్చే నల్లిలకర, తెల్లదోమ, గ్యానోడర్మ, ఎర్రముక్కు, నల్లముట్టు పురుగులు నివారణ పద్ధతులను రైతులకు వివరించారు.వాటిని పూర్తిగా నివారించగలిగితే మునిపటిలా దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు వ్యక్తపరిచిన సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం సోంపేట ఏడీఏ జగన్మోహన్రావు మాట్లాడుతూ రబీ సీజన్లో రాగులు, నువ్వులు,పెసర, మినుము విత్తనాలు సబ్సిడీపై రైతు సేవా కేంద్రాలు ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. కవిటి ఉద్యానశాఖాధికారిణి మాధవీలత మాట్లాడుతూ కొబ్బరిలో అంతర పంటగా కోకో పంట వేసుకోవాలని సూచించారు. దీని వలన రైతుకి అధనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు.అలాగే జీడి,మామిడికి ఇన్సూరెన్సు ఈ నెల 21వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి బి.దుర్గాప్రసాద్, కళింగ కార్పొరేషన్ డైరక్టర్ బార్ల చినబాబు, వి.హెచ్.ఎలు జగదీష్, సింహాచలం, ఎంపీఈవోలు లలిత, విష్ణువర్ధన్, రైతులు బృందావన్ దొళాయి, జనార్ధన్, కుశరాజు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రజకులు అభివృద్ధి

పార్లమెంట్ అధ్యక్షులు నాగార్జున

విశాలాంధ్ర - శ్రీకాకుళం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే రజకులు అభివృద్ధి సాధ్యమౌతుందని విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున తెలిపారు. శనివారం విశాఖపట్న తన నివాసంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ నియమితులైన గురజాపు రాము మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రజకులు అభివృద్ధికి, సంక్షేమానికి ప్రదాన్యత ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సాధికారక కామిటి ఎచ్చెర్ల నియోజకవర్గ సభ్యులు ధర్మవరపు శంకరరావు, సోపేటి రామారావు, జొన్నాడ భాస్కరరావు, అనకాపల్లి రజక సాధికారక రాష్ట్ర కమిటి సభ్యులు అద్దూరు శంకర్, విశాఖపట్నం సాధికారక కమిటి కన్వీనర్ చీపురుపల్లి వెంకట సత్యస్వరూప్, సభ్యులు సాగర్ కృష్ణ తదితరులు ఉన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి రెల్లి వీధిలో నిరుపయోగంగా ఉన్న బావిలో ప్రమాదవశాత్తు కాలుజారిపడి దున్న వీరస్వామి (57) మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. మృతుడు ఇచ్ఛాపురం పట్టణం నీలకంతేశ్వర స్వామి వీధికి చెందిన వ్యక్తి ఉపాధి నిమిత్తం కాశీబుగ్గలోని ఓ బేకరీలో పనిచేస్తు జీవనం సాగిస్తున్నారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. ఘటనపై కాశిబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతునికి భార్య రాజకుమారి తో పాటు కుమార్తె లక్ష్మి కుమారుడు తేజ ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన రవికుమార్

విశాలాంధ్ర - సోంపేట : సోంపేటకు చెందిన టీడీపీ నేత మద్దు రవికుమార్ విజయవాడలో శనివారం ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల అశోక్‌కు విప్ పదవి లభించిన విషయం తెల్సిందే. రవికుమార్‌తో పాటు టీడీపీ సీనియర్ నేత సదానంద రౌళో కూడా కలిసారు. ఇచ్ఛాపురం నియోజకవర్గానికి మరింత అభివృద్ధి జరిగేలా చూడాలని కోరారు.

స్థాపితం: 1952

విశాలాంధ్ర

తెలుగు జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు శ్రీకాకుళం జిల్లాలో ఈ క్రింది తెలుపబడిన మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో అంకితభావంతో పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.

కావాల్సిన ప్రాంతాలు :

సంప్రదించవలసిన నెం :

సనపల రమేష్, జిల్లా బ్యూరో చీఫ్

7569642555

సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి : విశ్రాంత అధ్యాపకులు హెచ్‌వై దొర

విశాలాంధ్ర - పలాస : సామాన్యుల భావ ప్రకటన స్వేచ్ఛకు వేదికగా నిలుస్తున్న సోషల్ మీడియా మరో వైపు అడ్డు అదుపులేని అబద్ధపు వార్తలను ప్రచారం చేస్తూ , సైబర్ నేరాలకు ఆయుధం గా మారుతున్నదని అందుకే ప్రజలు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని విశ్రాంత అధ్యాపకులు, పలాస కాశీబుగ్గ లయన్స్ క్లబ్ అధ్యక్షులు హెచ్ వై దొర అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక విద్యా వాహిని కళాశాల ఆవరణలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో " సోషల్ మీడియా - పరిణామాలు " అంశం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సి.హెచ్. జగదీష్ అధ్యక్షతన జరిగిన సదస్సు లో హెచ్ వై దొర మాట్లాడుతూ కొన్నేళ్ళ వరకు మీడియా కొద్ది మంది చేతుల్లో ఉండేదని, నేడు ప్రతి వ్యక్తి చేతిలో స్మార్ట్ ఫోన్ రూపంలో ఉందన్నారు. వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా సాధనాలతో మనకున్న ఆలోచనలను, అభిరుచులను, మన ప్రత్యేక కళలను ప్రపంచానికి చాటి చెప్పి, ప్రజల ఆదరణతో ఉన్నత స్థానంలో నిలబడేందుకు ఉపయోగ పడుతున్నాయని చెప్పారు. విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు సుదీర ప్రాంతాలకు వెళ్లాల్సిన పని లేకుండా అరచేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ తో సాధ్యపడుతుందని వివరించారు. పూర్వపు రోజుల్లో ఎక్కడో ఉన్న లైబ్రరీలకు వెళ్లి అవసరమైన పుస్తకాలను వెతుక్కుని చదువుకునే పరిస్థితి నుండి, కాలయాపన లేకుండా సోషల్ మీడియా ద్వారా అవసరమైన స్టడీ మెటీరియల్ ను పొందగలుగుతున్నామని అన్నారు. నేడు విద్యార్థులు, యువత ఎక్కువ కాలం సోషల్ మీడియాతోనే కాలం గడుపుతూ కోరి కష్టాలు తెచ్చుకుంటున్న విషాద సంఘటనలు కూడా గమనించాలని కోరారు. సోషల్ మీడియా ఫలితంగా ప్రధానంగా మానవ సంబంధాలు, మానవతా విలువలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా యువత సోషల్ మీడియా మోజులో పడి అనేకమైన యాప్ లు, రమ్మీ, క్రికెట్ బెట్టింగ్ వంటి క్రీడలకు ఆకర్షితులై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేస్ బుక్ ద్వారా అనేక మంది అమ్మాయిల జీవితాలు నాశనమవుతున్న సంఘటనలు కోకోల్లోలు ఉన్నాయని, సెల్ఫీ ల తో ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. సోషల్ మీడియాతో ఫోటో లకు మార్ఫింగ్ చేసి తప్పుద్రోవ పట్టిస్తున్న సందర్భాలను ఆయన వివరించారు. అందుకే సోషల్ మీడియా మనకు ఏ విధంగా ఉపయోగపడుతుందో ఆ మేరకు వినియోగించుకోవాలి అన్నారు. మన ఆలోచనలు, అభిరుచులకు అనుగుణంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోషల్ మీడియా పవర్ తెలిస్తే అది మనిషికి వజ్రాయుధంలా ఉపయోగపడుతుందని, తెలియకుండా తప్పుదు మార్గంలో వెళ్తే అది మనిషి వినాశనానికి దారితీస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతీ యువకులు సోషల్ మీడియా పట్ల జాగురుతగా ఉండాలని కోరారు. సదస్సు కు ముందు రంగం ప్రజా సాంస్కృతిక వేదిక కళాకారులు హేమ సుదన్, బాలాజీ లు విలేకరుల ప్రాముఖ్యతను వివరిస్తూ అనేక పాటలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో పలాస ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చెరుకుపల్లి నేతాజీ, కార్యదర్శి సంపతిరావు జయంత్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ రమణ, కొంచాడ రవి శంకర్, నాగరాజు, పల్లి కృష్ణ, కిషోర్, గణేష్, అంబికా ప్రసాద్, కళాశాల డైరక్టర్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులకు నివాళులు

విశాలాంధ్ర-టెక్కలి : మండలంలో స్థానిక శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా శనివారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్.రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావు కి స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన వెలిగించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీరి సేవలు ఎన్నటికే మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిగ్రీ కాలేజీ లైబ్రేరియన్ జి.ప్రసాదరావు, ఆర్టీసీ డిపార్ట్మెంట్ సూపర్‌వైజర్ ఆర్.ప్రసాదరావు, గ్రంథాలయ అధికారిని బి. రూపవతి, పి.గవరయ్య రెడ్డి, పాఠకులు, అమ్మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

పలాసలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు సన్నాహాలు

విశాలాంధ్ర-పలాస : శ్రీకాకుళం జిల్లా పలాస ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు సన్నాహాలు మొదలయ్యాయి. ఈ మేరకు శనివారం పలాస ఆర్డిఓ మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో ప్రభుత్వ భూములను పరిశీలించారు. అలాగే రాష్ట్రంలో 6 కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి నిధులు - ఫీజిబిలిటీ స్టడీ కోసం రూ.1.92 కోట్లు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.రాష్ట్రంలో మరో 6 ప్రాంతాలలో ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి ప్రభుత్వం ప్రతిపాదించింది. కుప్పం, శ్రీకాకుళం, నాగార్జునసాగర్‌లో నిర్మాణాలకు ప్రభుత్వం యోచన చేస్తుంది.తుని-అన్నవరం, తాడేపల్లిగూడెం, ఒంగోలులో నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. కుప్పంలో 1,501, నాగార్జునసాగర్‌లో 1,670 ఎకరాలు, తాడేపల్లి గూడెంలో 1,123, పలాసలో 1,383 ఎకరాలు, తుని-అన్నవరంలో 787, ఒంగోలులో 657 ఎకరాలను గుర్తించినట్టు స్పష్టం చేసింది. త్వరితగతిన ఫీజిబిలిటీ స్టడీ పూర్తిచేయాలని ఏపీ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీకి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.

రైతు శిక్షణలో కృషి విజ్ఞాన కేంద్రం

విశాలాంధ్ర-కంచిలి : మండలం కత్తివరం గ్రామంలో ఆమదాలవలస రైతు శిక్షణలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ మరియు ఉధ్యానవన శాఖవారి సహకారం తో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్త డాక్టర్ అనూష మాట్లాడుతూ కొబ్బరిలో వచ్చే సర్పిలాకర తెల్లదోమ, నల్లమాట్టి, ఎర్రముక్కు పురుగుల లక్షణాలు జీవ నియంత్రణ చర్యలు అలానే రసాయన చర్యల యాజమాన్యం గురుంచి వివరించారు. ఈకార్యక్రమాన్ని రైతులందరు సామూహికంగా ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో సోంపేట ఏడిఏ జగన్మోహన్ మాట్లాడుతూ రబీ సీజన్ లో పెసర, మినుములు, రాగులు, నువ్వులు సబ్సిడీ ద్వారా రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని సుంచించారు. ఈ కార్యక్రమంలో కంచిలి ఉద్యానధికారి మధువీలత మాట్లాడుతూ అంతర పంటగా కొబ్బరిలో కొకవా పంట అదనపు ఆదాయం కొరకు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కంచిలి వ్యవసాయ అధికారి ధనుంజయ, ఏంపిఈఓ, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే గ్రామ అభివృద్ధి.

విశాలాంధ్ర-పోలాకి: అందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ఎంపీపీ ముద్దాడ దమయంతి బైరాగి నాయుడు అన్నారు. శనివారం మండల కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పనులు చేసేటప్పుడు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని కనీసం ప్రోటోకాల్ ప్రకారమైన ఎంపీటీసీలు కు సర్పంచ్లుకు సంబంధిత అధికారులకు తెలియజేయాలని అందరికీ మంచి జరిగేటప్పుడు అందరి సహకారం తప్పక ఉంటుందని అన్నారు. వ్యవసాయ అధికారి చిరంజీవి మాట్లాడుతూ రైతులు కోతలకు మరో పది రోజుల్లో ప్రారంభిస్తారని కోతముందు రబీ సీజన్ లో మినుములు పెసలు రాగులు రైతులకు విత్తనాలు ఇచ్చామంటూ సభలో మాట్లాడుటుండగా మీరు చెప్పేది తప్పు అంటూ స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల హెడ్ క్వార్టర్ నుండి రైతు భరోసా కేంద్రం ఎక్కడికి మార్చారు ? కనీసం స్థానిక సర్పంచికి కూడా తెలియపరచరా మాది రైతాంగమే మాకు తెలియనప్పుడు రైతులకు ఎలా తెలుస్తుందని అన్నారు. రైతులందరికీ అందుబాటులో విత్తనాలు చేరటం లేదని మీ విధానాలు మార్చుకోవాలని అబద్ధాలు ఎందుకని రైతులకు అందుబాటులో కేంద్రాలు ఉండాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీలు కోట అప్పారావు తాతారావు సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ప్రయోజనాలే లక్ష్యంగా మీడియా వ్యవహరించాలి

- వర్సిటీలో జాతీయ పత్రికా దినోత్సవ వేడుకల్లో వక్తలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: సామాజిక ప్రయోజనాలే లక్ష్యంగా మీడియా వ్యవహరించాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని హితవు పలికారు. వర్సిటీలో జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ పత్రికా దినోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కల్పిత కథనాలు, అసత్య ప్రచారాలు, అర్ధ సత్య రాతలకు ప్రాధాన్యం ఇవ్వరాదన్నారు. సమాచార ఉధృతి ప్రవాహంలో వార్తల పారదర్శకత లోపిస్తుండడంతో పాఠకుడుని గందరగోళంలోకి నెట్టేస్తుందన్నారు. విశిష్ట వక్తగా పాల్గొన్న సీనియర్ పాత్రికేయులు జంధ్యాల శరతాబాబు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్ట్ మారాలని, అదే సమయంలో విలువలకు, వృత్తి ధర్మానికి తిలోధకాలివ్వరాదన్నారు. ప్రత్యేక వక్తగా హాజరైన సీనియర్ పా త్రికేయులు, నామ విజ్ఞానవేత్త వాండ్రంగి కొండలరావు మాట్లాడుతూ మాతృభాషతో పాటు పలు భాషల్లో ప్రావీణ్యత సంపాదించడం వలన సమాచార సేకరణకు. ఉత్తమ కథనాలు అందించేందుకు పాత్రికేయులకు సహాయపడుతుందన్నారు. వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. అనూరాధ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. తిరుపతిరావు, డాక్టర్ జి. లీలావరప్రసాదరావు, డాక్టర్ వైడీ రామదాస్ మాట్లాడారు. ఎడిటర్స్ గిల్డ్ పూర్వ అధ్యక్షులు, పద్మవిభూషణ్ డాక్టర్ చెరుకూరి రామోజీరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉర్లాం రైల్వే స్టేషన్‌లో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు, శ్రీనివాసరావు

విశాలాంధ్ర-నరసన్నపేట : మండలంలో ఉర్లాం రైల్వే స్టేషన్‌లో ప్రయాణీకులకు మౌళిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు, ఎండ శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఉర్లాం రైల్వే స్టేషన్‌కు చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్, గణేష్ ధాపా అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభివృద్ధి సమావేశంలో కమిటీ సభ్యులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్లాం రైల్వే స్టేషన్‌లో బ్రహ్మాపూర్ ఎక్స్‌ప్రెస్, పూరి-తిరుపతి ట్రైన్ నిలుపుదల చేయాలని కోరారు. అలాగే రైల్వేస్టేషన్‌కు వచ్చే మార్గాలను రిపేర్ చేసి, పునరుద్ధరించ వలసిందన్నారు. అంతేకాక ప్రయాణీకుల కొరకు త్రాగునీటి సరఫరా ఏర్పాటు చేయాలని, టాయిలెట్స్, ప్రయాణీకులు కూర్చొనేందుకు షెడ్‌లో సిమ్మెంటు బెంచ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు, జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రటరీ, చింతాడ మల్లేశ్వరరావు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు, డి.రాజ్‌కుమార్, స్టేషన్ మాస్టర్, శ్రీనివాసరావు, ముద్దాడ ధర్మారావు, రిటైర్డ్ ఆర్మీ, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉపాధ్యాయురాలు ఆత్మహత్య

విశాలాంధ్ర-పలాస : పలాస మండలం ఈదురాపల్లిలో శనివారం ఉపాధ్యాయురాలు ఆత్మహత్య కు పాల్పడిన విషాద ఘటన చోటు చేసుకుంది. పలాస మండలం ఈదురాపల్లి గ్రామంలో అత్తవారింట్లో ఉంటున్న ఉపాధ్యాయురాలు నవ్య ఫ్యాన్‌కు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఆమె ఆత్మహత్యపై వివరాల కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతురాలు శాసనపురి నవ్య పలాస సమీపంలో సూది కొండలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది. శవాన్ని పోస్టుమార్టం కోసం పలాస ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఇతర రాష్ట్రాల సీనియర్ సిటిజెన్స్‌కు కూడా ఆర్టీసీ బస్సుల్లో రాయితీ

విశాలాంధ్ర-కొత్తూరు : ఏ.పి.ఎస్.ఆర్టీసీ.బస్సుల్లో మన రాష్ట్రానికి చెందిన సీనియర్ సిటిజన్స్ కు ప్రయాణ టికెట్లో 25 శాతం రాయితీ ఛార్జ్ ఇస్తున్న విషయం తెలిసిందే. కాగా రెండు రోజులక్రితం ఆర్టీసీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెలువరించిన ఉత్తర్వుల్లో ఏపి రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన సీనియర్ సిటిజన్స్ ఏపిఎస్ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తే వారుకి కూడా 25 శాతం చార్జి రాయితీ ఇవ్వాలని ఎపిఎస్ ఆర్టీసీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తన ఉత్తర్వుల్లో తెలిపారు వీరు తమ ప్రయాణ సమయంలో వయస్సు ధృవీకర న కోసం ఆధార్ కార్డ్, ఓటర్ ఐడెంట్ కార్డు లేదా ఏదైనా అధికారిక ఫోటో ఐడెంటిటీ కార్డు బస్స కండక్టర్‌కు చూపాలి.

పలాస జీడిపిక్క ఔన్నత్యాన్ని చాటుదాం : గ్రీన్ ఆర్మీ

విశాలాంధ్ర-పలాస : పలాస జీడీపిక్క ఔనత్యాన్ని చాటుదామని గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, టిడిపి నాయకులు సప్ప నవీన్‌లు అన్నారు. జీడిపిక్క బొమ్మ ఆవరణలో ఎటువంటి బ్యానర్లు, ఫ్లెక్సీలు అంటించరాదని కోరుతూ శనివారం ప్రచారం నిర్వహించారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గ్రీన్ ఆర్మీ, పలాస యూత్ అసోసియేషన్ సంయుక్తముగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పలాస జీడిపిక్క ఔన్నత్యాన్ని మరియు సింబల్ ను తెలియజేసే ప్రాంతంలో బ్యానర్స్ గాని ఫ్లెక్సీలు తగిలించవద్దని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి క్లీన్ పలాస దిశగా యువత, పుర ప్రజలు చేయిచేయి కలపాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఎస్ ఉమాశంకర్ శానిటరీ సూపర్ వైజర్ సోమేశ్, దిలీప్, శంకర్ సెక్రెటరీ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సగం గ్రామాలకే 'పల్లెల పండగ'

- ప్రతిపక్ష పంచాయితీలపై వివక్ష
- గ్రామీణ అభివృద్ధిపై సర్పంచ్‌లు పెదవి విరుపు

విశాలాంధ్ర-ఆమదాలవలస : పల్లెల అభివృద్దే సమాజాభి వృద్ధి అని కూట మి ప్రభుత్వం వాటి అభివృద్ధిపై పల్లె పండుగ పేరుతో నిధులను మంజూరు చేశారు. పంచా యతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా ప్రతి గ్రామం అభివృద్ధి చెందడాని కి మౌలిక వసతులు కల్పించే విధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పథ కం కింద నిధులను మంజూరు చేశారు. ఈ నిధులను మంజూరు చేసేందుకు రాష్ట్రవ్యా ప్తంగా 13 వేలకు పైగా గ్రామ సభలు ఏకకా లంలో నిర్వహించి పంచాయతీరాజ్ శాఖ రికార్డు సృష్టించింది. ఈ నేపథ్యంలోనే గ్రామా లకు పుష్కలంగా నిధులు మంజూరు చేశా రు. అందులో భాగంగానే ఆమదాలవలస కు 96 సిమెంట్ రోడ్లు సీసీ కాలువలు నిర్మాణాల కు 883 లక్షలు రూపాయలు మంజూరు చేశారు. ఈ నిధులతో 15202 మీటర్లు పొడవున సిమెంటు పనులు చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా మండలంలో 30 గ్రామపంచాయతీ లు ఉన్నాయి. వీటిలో కేవలం సగం పంచాయతీ లకే పల్లె పండగ పేరుతో నిధులు మంజూరు చేశారు. మిగిలిన గ్రామాలకు కనీసం నిధులు మంజూరు కాకపోవడంతో ఆయా సర్పంచులు పెదవిరుస్తున్నారు. గ్రామ పంచాయతీలకి రాజకీయాలు పులుముతు న్నారని ఆరోపణ చేస్తున్నారు. ఎన్టివాడ, గాజుల కొల్లివలస, నెల్లిపర్తి, వెదుళ్ళ వలస, జీకే వలస, తోటాడ, వంజంగి, రామచంద్ర పురం, కొత్తవలస, కత్యా చార్యుల పేట, తురక పేట, సైలాడ, జొన్నవలస, మునగ వలస, బెలమాం పంచాయతీలకు ఉపాధి హామీ నిధులు మంజూరు చేయలేదు. సర్పం చులు వైసీపీ అభిమానులుగా భావించి ఆ గ్రామాలకు నిధులు మంజూరు చేయలేదు అంటే అలా కూడా జరగలేదు. దూసి, అక్కివ రం, తొగరాం పంచాయతీలకు నిధుల విడు దల చేసి రాజకీయ చతురతను నేతలు చాటుకున్నారని విమర్శలు ఉన్నాయి. గ్రామీ ణ ప్రాంతాల అభివృద్ధికి ఉపాధి నిధులు వినియోగించుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేస్తే స్థానిక నాయకులు రాజకీయ వివక్షతో పంచాయతీలకు మొండిచేయి చూపారని పలువురు వైసిపి సర్పంచులు ఆవే దన చెబుతున్నారు. మండలానికి విడుదలైన నిధులలో తొగరాం గ్రామపంచాయతీకి 139 లక్షల 50వేల రూపాయలు 12 పనులు చేసేం దుకు మంజూరు చేశారు. అతి తక్కువగా రెండు పనులకు పది లక్షల 50 వేల రూపా యలు అక్కుల పేటకు విడుదల చేశారు. అత్యధికంగా 18 పనులు కను విలువలసుకు మంజూరు చేశారు.20 లక్షల 70 వేల రూపా యలతో వంజంగి పేటకు ఒకే పని నిర్మాణా నికి విడుదల చేశారు. పల్లె పండుగ పేరుతో రాష్ట్రంలోని అన్ని పంచాయతీలను అభివృ ద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నేతృత్వంలోని ఉప ముఖ్యమంత్రి నిధులను మంజూరు చేస్తే స్థానిక నాయకులు రాజకీయ వివక్షతో సగం పంచాయతీలకు నిధులు విడుదల చేయక పోవడం విమర్శలకు తావిస్తోంది. కొన్ని గ్రా మాల్లో వీధుల్లో నిత్యం మురుగునీరు ప్రవ హిస్తోంది. వీటి నిర్వహణ కైనా గత ప్రభు త్వం నిధులు మంజూరు చేయక పోవడంతో ఆ సమయంలో వంచాయతీ సర్పంచులు బిక్షాటన చేసి గ్రామాలను అభివృద్ధి చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని పంచాయతీలకు నిధులు మంజూరు అవు తాయని సర్పంచులు సంబర పడుతున్న సమయంలో రాజకీయ వివక్షతో నిధులు మంజూరు కాకపోవడంతో కొంతమంది సర్పం చులు ఆయా గ్రామాల అభివృద్ధి కోసం ఉపా ధి నిధులు విడుదల చేయాలంటూ జిల్లా కలె క్టర్ ను కోరన్నట్లు ఓ సర్పంచ్ తెలిపారు.

ఇంటి బావిలో దిగి ఇద్దరు మృతి... కనిమెట్టలో విషాదఛాయలు

విశాలాంధ్ర-పొందూరు : కార్తీకపౌర్ణమి వేడుకలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్న ఆకుటుంబంలో ఒక్క సారిగా విషాదం అలముకుంది. బావిలో పడిపోయిన మోటార్‌ంజన్ కోసం బావిలో దిగిని ఆకుటుంబ పెద్ద బావిలో మునిగిపోవడంతో మునిగిపోయిన మేనమామ కోసం బావిలోకి దిగిని మరోవ్యక్తి మృత్యువుపాలయ్యాడు. ఈ సంఘటన పొందూరు మండలం కనిమెట్ట గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఈ ఘటనలో కనిమెట్ట గ్రామం మెచిన్నీదికి చెందిన రఘుపతి మధుసూధనరావు (50), అదే గ్రామానికి చెందిన కింతలి డిలేశ్వర రావు(23) మృతిచెందారు. పోలీసులు. కుటుంబ సభ్యులు సమాచారం మేరకు మధుసూధన రావు ఇంటిలోకి శుక్రవారం రాత్రి విషసర్పం రావడంతో దానికి చంపేందుకు ప్రయత్నించారు. దెబ్బతగిలిన పాము ఇంటిముందు ఉన్న నందలనుయ్యిలో పడిపోయింది. పాము నూతిలో పడిపోవడంతో శనివారం ఉదయం మధుసూధనరావు, అతని మేనల్లుడు కింతలి డిల్లేశ్వరరావు పామును తీసేందుకు ఆయిల్ ఇంజన్తో బావిలో నీటిని తోదుతుండగా ఇంజన్ బావిలో పడిపోయింది. దీనిని బావిలోనుంచి తీసేందుకు ఉదయం 10గంటల నమయంలో మధుసూదన రావు బావిలో దిగాడు. బావిలో నిండుగా నీరు ఉన్నాయి. బావిలోని నీటిలోకి దిగిన మదుసూధనరావు ఎంతకీ పైకిరాకపోవడంతో మధుసూధనరావు మేనల్లుడు కింతలి డిల్లేశ్వరరావు బావిలోకి దిగాడు. డిల్వేశ్వరరావు ఎంతకీ పైకి రాకపోవడంతో డిల్వేశ్వరరావు సోదరుడు ఎంతకీ ఇద్దరూ పైకి రాకపోవడంతో గ్రామస్తులు వచ్చి బయటకు తీసేందుకు ప్రయత్నించారు. ఆసుతే బావిమె త్తం ఇంజన్‌ఆయిల్తో నిండి ఉండడంతో పోలీసులకు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చా రు. గ్రామానికి చేరుకున్న పోలీసులు, ఫైర్సబ్బంది ప్రయత్నించి మొదట డిల్వేశ్వరరావును బయటకు తీసారు. తరువాత మధుసూధన రావును బయటకు తీసేందుకు చాలా కష్టపడాల్సి వచ్చింది. బయటకు తీసిన మధుసూదనరావు తలకు తీవ్రగాయమైనట్లు గుర్తించారు.

అదృష్టవంతుడు వినోద్.... ఇద్దరు నీటిలోకి దిగి ఎంతకీ రాకపోవడంతో డిల్వేశ్వర రావు సోదరుడు వినోద్కైతం బావిలోకి దిగాలని ప్రయత్నించాడు. అయితే ఇద్దరు నీటిల్లో మునిగిపోవడంతో కుటుంబసభ్యులు వినోద్ బావిలోకి దిగడానికి భయపడ్డారు. తరువాత బావిమొత్తం ఆయిల్ ఉండడంతో కాలుజారడంతో బయటకు రాలేక మృతిచెందినట్లు గుర్తించారు. వినోద్ సైతం బావిలోకి దిగితే వినోద్కు ఏమి జరిగిఉండేదోనని కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేసారు. వినోద్ అదృష్టవంతుడిని గ్రామస్తులు తెలిపారు. ఫిర్యాదు మేరకు ఎస్పై వి.సత్యనారాయణ కేసు నమోదు చేసారు. శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను శ్రీకాకుళం రిమ్సుకు తరలించారు. సంఘటనా స్థలాన్ని ఆముదాలవలస సీఐ పి.సత్యనారాయణ పరిశీలించారు.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధి పత్రికలు

- విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి అవసరం
- సీనియర్ పాత్రికేయ నాయకులు కొంక్యాన వేణుగోపాల్, శాసపు జోగినాయుడు
- అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా పనిచేసేవి పత్రికలని సీనియర్ పాత్రికేయ నాయకులు కొంక్యాన వేణుగోపాల్, శాసపు జోగినాయుడు, పిన్నింటి అప్పన్న అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్సీ, ఎస్టీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు గంజి ఆర్ ఎజ్రా పర్యవేక్షణలో కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు ఏ ప్రభుత్వానికైనా ఆత్మలాంటివి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారని ఆయన తెలిపారు. ఒక సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి పత్రిక ముఖ్య సాధనల ఉపయోగపడతాయని చెప్పారు. నిమ్న జాతులకు సామాన్య ప్రజలకు సాంఘిక రాజకీయ అవగాహన కల్పించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆంగ్లం, మరాఠీలో పలు పత్రికలను నడిపారని అన్నారు. పక్షులకు ఏ విధంగా రెక్కలు అవసరమో అదేవిధంగా మన ఆలోచనలను ప్రజలకు చేరవేయడానికి వార్తాపత్రికలు ఎంతో అవసరమని అంబేద్కర్ ఎన్నో పక్ష పత్రికలో నడిపారని అన్నారు. పత్రికలు ఎప్పుడు కూడా ఒక లక్ష్యంతో ఉండాలని ఒక ప్రయోజనంతో ఉండాలని పత్రికల్లో ఏ వ్యక్తి పట్ల పక్షపాతం ఉండకూడదని అంబేద్కర్ అన్నారని ఆయన తెలిపారు. ప్రజలను చైతన్యం తీసుకురావడానికి అంబేద్కర్ ఎన్నో పత్రికలు నడిపారన్నారు. వ్యక్తి కంటే సంఘం ముఖ్యం అని అందుకే సంఘాన్ని జాగ్రత్తపరిచేందుకే ఆయన పత్రికలను ఆయుధంగా ఎంచుకున్నారని అన్నారు. పత్రికా రంగంలోకి కొత్తగా వస్తున్న జర్నలిస్టులకు స్ఫూర్తిగా నిలుస్తున్న సీనియర్ పాత్రికేయ నాయకులు కొంక్యాన వేణుగోపాల్, శాసపు జోగినాయుడు, పిన్నింటి అప్పన్న, కెమెరామెన్ లు కొండబాబు, బమ్మిడి వేణుగోపాల్‌ను దుశ్శాలువతో సత్కరించి మొమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఎంతోమంది ఎన్నో సంవత్సరాలుగా పత్రిక రంగంలో అంకితభావంతో పనిచేస్తున్న పాత్రికేయ మిత్రులందరికీ జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలను ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాయి రాము, గొల్లపల్లి నందేశ్వరరావు, పరిడాల పద్మభూషణసాయి, ఆకుల కృష్ణ, కిరణ్, అల్లు ఉమామహేశ్వరరావు, జీవన, బి.రాజేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలకు సర్పంచ్‌లకు సమాచారం ఇవ్వరా...?

మండల సమావేశంలో నిలదీసిన సభ్యులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : పంచాయితీ సర్పంచ్‌లకు సమాచారం ఇవ్వకుండా పంచాయతి పరిధిలో ఎలా కార్యక్రమాలు నిర్వహించాస్తారని మండల సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులను మండల సమావేశంలో నిలదీశారు. ఎంపీపీ మేరుగ రాజేశ్వరి అప్పారావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. పల్లె పండుగ కార్యక్రమంలో ఉపాధిహామీ ద్వారా రూ.15 కోట్లు, టూరిజం క్రింద రూ.7 కోట్లరుపాయిల నిధులు మంజూరు అయ్యావని మండల ఇంజనీరింగ్ అధికారి రంజిత్ కమార్ తెలిపారు. పంచాయితీ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులు పంచాయితీలు తీర్మానం ఇవ్వకుండా ఎలా మంజూరు చేస్తారనిసర్పంచ్, సర్పంచ్ హక్కులు కాలరాస్తున్నారని ఆర్.హెచ్.పురం, మేఘవరం సర్పంచ్‌లు యెన్ని మన్మధరావు, పరపటి సునీత శ్రీనివాస్ రెడ్డి అధికారులను నిలదీశారు. పంచాయితీ కార్యదర్శులు పంచాయితీ తీర్మానం నకళ్ళు యిచ్చిన తరువాత మాత్రమే మంజూరయ్య వని ఇంజనీరింగ్ అధికారి తెలిపారు. మండలంలో 19 ధాన్యం కొనుగోలు కేం ద్రాలు ఏర్పాటు చేశామని, వేరుశనగ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయాధికారి ఆర్. అప్పారావు తెలిపారు. ఈ ఏడాది ఎరువులు రైతన్నలందరికీ ఇవ్వలేదని బోరుభద్ర రైతుభరోసా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ కొందరికి మాత్రమే ఎరువులు పంపిణీ చేసిందని ఎంపిపి మేరుగు రాజేశ్వరి అప్పారావు అన్నారు. రానున్న వేసవి కాలంలో తీరప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ముందస్తు చర్యలు చేపట్టాలని మేఘవరం ఎంపిటిసి సూరాడ రాజారావు కోరారు. గ్రామాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల సమాచారం అధికారులు సర్పంచ్ లకు ఎంపిటిసిలు ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని సభలో ప్రజాప్రతినిధులు ప్రకటించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ జయంతి ప్రసాద్, తహసీల్దార్ రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు లాంఛనాలతో ఆర్మీ జవాను అంత్యక్రియలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలం వరీద్ పేట గ్రామానికి చెందిన మొదలవలస చిన్నారావు (35) అనే ఆర్మీ జవాను అంత్యక్రియలు శనివారం పోలీసు లాంఛనాలతో స్వగ్రామంలో జరిగాయి. సుమారు 15 ఏళ్ల క్రితం ఆర్మీలో జాయినైన ఆయన ప్రస్తుతం రాజస్థాన్లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈయన రెండు రోజుల క్రితం రాజస్థాన్లో అకాలమరణం చెందడంతో మృతదేహాన్ని శనివారం ఉదయం స్వగ్రామానికి తీసుకువచ్చారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, ఆర్మీ ఉద్యోగులు చిన్నారావుకు అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. చిన్నారావుకు భార్య సులోచన, కుమారుడు మోక్షిత్, కుమార్తె తేజేశ్వరి ఉన్నారు.

శ్రీముఖలింగంలో నేడు బాలియాత్ర పునఃప్రారంభం



విశాలాంధ్ర-జలుమూరు : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో ఆదివారం శతాబ్దాల చరిత్ర కలిగిన బాలి యాత్రను పునః ప్రారంభించుటకు జిల్లాలో ని కొందరు ఔత్సాహిలు దేశ, సంస్కృతి సాంప్రదాయాలు, ఈ ప్రాంత ప్రత్యేకతను బావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మన ప్రాచీన సాంప్రదాయం నాటి కళింగ రాజ్య పాలనలో నది తీరాల్లో దీపోత్సవ కార్యక్రమం ద్వారా పితృదేవతలకు నివాళు లర్పించే కార్యక్రమం. నౌక యానం ద్వారా వ్యాపారం చేసే వారిని ప్రపంచ దేశాల్లో రహదారులు వెంబడి వ్యాపారాలు చేసే రోజుల్లో ఇక్కడ మాత్రం జలమార్గం ద్వారా వ్యాపారం జరిగేదని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జీవితేశ్వర్రావు తెలిపారు. ఇండోనేషియా కి చెందిన నది బాలి అనే ద్వీపానికి నౌకల ద్వారా ఆనాటి కళింగ రాజ్యపాలనల వ్యాపారం చేసేవారు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆ యాత్రకు బయలుదేరి మరల శివరాత్రికి తిరిగి వచ్చే వారిని పెద్దలు వాళ్ళు క్షేమంగా వెళ్లి లాభంగా రావాలని ఆ కుటుంబ సభ్యులు బాలియాత్ర ద్వారా శ్రీముఖలింగంలోని వంశధార తీరంలో పితృదేవతలకు దీపోత్సవం ద్వారా వేడుకునే వారని తెలిపారు. తదుపరి కళింగ సీమ అనే ఒక ప్రాంతాన్ని రెండు ప్రాంతాలుగా అటు ఒరిస్సా ఇటు ఉత్తరాంధ్ర విభజించారని తెలిపారు. ఒకే ప్రాంతంగా ఉన్న ఒరిస్సాలో ఈనాటికీ ఆచారం సాంప్రదాయం కొనసాగుతుందని ప్రభుత్వం గుర్తించిందని మరో ప్రాంతమైన మన ప్రాంతంలో శ్రీముఖలింగం లో ఈ సాంప్రదాయం ఆగిపోయిందని ప్రాచీన సాంప్రదాయాన్ని పునః ప్రారంభించడమే బాలియాత్ర ఆశయ లక్ష్యమని ప్రముఖ వైద్యాధికారి జీవితేశ్వర్రావు అన్నారు. వేల సంఖ్యలో తరలివచ్చి మన ప్రాచీన సాంప్రదాయ సాంస్కృతి నేటి తరం వారికి మరియు భవిష్యత్ తరాల వారికి కొనసాగేలా సాధిద్దామని ఆయన కోరారు. యాత్రకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా శ్రీముఖలింగం సర్పంచ్ తమన్నగారి సతీష్, దేవాలయ అర్చకులు, శ్రీముఖలింగ గ్రామస్థులు పలు ఏర్పాట్లు చేశారు. ఆదివారం మద్యాహ్నం రెండు గంటలకు శ్రీముఖలింగేశ్వర దర్శనం అనంతరం నదీతీరంలో దీపారాధన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోనే కాకుండా ఒడిషా ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్దఎత్తున భక్తజనం వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గట్టుగా ఏర్పాట్లను చేశారు.

పేదలకు ఇళ్ల స్థలాలతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-పాతపట్నం : ఇళ్లు లేని పేదలకు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇల్ల స్థలం ఇచ్చి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లండ వెంకటరావు కోరారు. శనివారం మండలం లోని పలు గ్రామాల్లో సందర్శించి లబ్దిదారులకు ఇళ్ల పట్టాల దరఖాస్తులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యం లో ఈ నెల 18 తేదీన అన్ని గ్రామ సచివాలయం ల వద్ద లబ్ధి దారులతో ఇళ్ళ స్థలాలు కోసమ దరఖాస్తులు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. లబ్ధి దారులకు గుర్తించి వారికి దరఖాస్తులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈయన వెంట పాతపట్నం మండల కార్యదర్శి ఆదినారాయణ ఆచారి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న జోన్-1 గురుకుల బాలికల క్రీడల పోటీలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల/ కళాశాలలో మూడు రోజుల నుంచి జరుగుతున్న జోన్-1 బాలికల క్రీడల పోటీలు ఆదివారంతో ముగియనున్నాయి. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాల్లోని 21 గురుకులాల నుంచి న మారు 800 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. మూడో రోజైన శనివారం జరిగిన పోటీల్లో కొన్ని గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఫలితాలు తేలగా, మరికొన్ని విభాగాల్లో ఫైనల్ దశకు చేరాయి. ఈకార్యక్రమంలో జిల్లా గురుకుల పాఠశాలల సమన్వయకర్త ఎన్.బాలాజీ నాయక్, ఎచ్చెర్ల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.. పద్మజ, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతిశ్రీ పాల్గొన్నారు. మూడో రోజు ఫలితాల వివరాలు- అథ్లెటిక్స్ 100 మీటర్ల జూనియర్ విభాగంలో వై.జ్యోత్స్న (వియ్యంపేట) గోల్డ్, ఎ. జీవనప్రియ (భామిని) సిల్వర్, వి.వెంకటలక్ష్మి (కోనాం) కంస్యం, సీనియర్ విభాగంలో ఎస్. శృతి (నర్సీపట్నం) గోల్డ్. ఎ. లక్ష్మి (గరుగుబిల్లి) సిల్వర్, కె.శ్రావ్య (వియ్యంపేట) కాంస్యం గెలు పొందారు. డిస్క్ జూనియర్సో కె.దీక్షిత (నెల్లిమర్ల) గోల్డ్, ఎ.ధనలక్ష్మి (వియ్యంపేట) సిల్వర్, సీహెచ్ కృష్ణవేణి (వేపాడ) కాంస్యం సాధించారు. క్యారమ్స్ జూనియర్ విభాగంలో విన్నర్, నక్కపల్లి రన్నర్‌గా, సీనియర్ విభాగంలో మేమా ద్రిగెడ్డ విన్నర్. వియ్యంపేట రన్నర్గా నిలిచారు.

కామమ్మా కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నాయుకులు

విశాలాంధ్ర-కంచిలి: మండలం బూరగాం గ్రామం లో ఇచ్చాపురం వైస్ ఎంపీపీ దువ్వ వివేకానంద రెడ్డి సోదరి మద్దు కామమ్మా ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించారు. ఈ విషయం తెలిసిన వైసీపీ నాయుకులు ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆ కుటుంబాన్ని పరామర్శించి వారిపట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.